# SWARNA SECURITIES LIMITED

(CIN: L52520AP1990PLC011031)

Ph: 2575928

02.07.2022

To

**Corporate Relationship Department**
**BSE Limited, P.J. Towers, Dalal Street**
**Mumbai – 400001**

Dear Sir/Madam,

**Sub: Intimation of Public Notice of 31st Annual General Meeting of the Company pursuant to Regulation 47(3) of SEBI (LODR) Regulations, 2015.**

**Ref: ISIN -** INE595G01018 **& SYMBOL:** SWRNASE

*********

Please find enclosed copies of the advertisement published in Financial Express - English version and Prajasakti -Telugu Version on 26.06.2022 in connection with the 32nd Annual General Meeting (AGM) of the Company (on Thursday, the 21st July, 2022, at 11.00 AM) including Schedule for Book Closure, E-Voting, Cutoff date etc.

We request you to take the same on record and disseminate.

Thanking You,

Yours Faithfully,

For **Swarna Securities Limited**

**M Anil Kumar**
**Company Secretary & Compliance Officer**
**Membership No: A27989**

**Enclosed: as above**

# 'కొల్లేరు'పై కబుర్లేనా!

- రెగ్యులేటర్ నిర్మాణంపై సిఎం హామీ నెరవేరేనా?
- భూముల రీసర్వే పూర్తయ్యేదెన్నడు?
- పర్యాటక అభివృద్ధి కాగితాలకే పరిమితం
- ఉపాధిలేక వలసపోతున్న కొల్లేరు లంక గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

'కొల్లేరుపై రెగ్యులేటర్ నిర్మాణానికి జూన్‌లో శంకుస్థాపన చేస్తాను. కొల్లేరును రీసర్వే చేస్తామని గతంలో ఇచ్చిన హామీని కోవిడ్ వల్ల అమలు చేయలేకపోయాను. కొల్లేరు ప్రజల విజ్ఞప్తి మేరకు ఇప్పుడు రీసర్వే చేయిస్తాం. ఇందుకు సంబంధించి అధికారుల ఆదేశాలు ఇచ్చాం. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం'

–గణపవరంలో గత నెల 16న జరిగిన సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఇదీ

జూన్ 25 దాటినా రెగ్యులేటర్ ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగలేదు. ఆకివీడు మండలం దుంపగడప, మొగల్తూరు మండలం పడితడిక, మొళ్లపర్రు గ్రామాల సమీపాన ఉప్పుటేరుపై ర.412 కోట్ల అంచనా వ్యయంతో మూడు రెగ్యులేటర్ల నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులను ప్రభుత్వం నాలుగు నెలల క్రితం మంజూరు చేసింది. శంకుస్థాపనకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా టెండర్ల ప్రక్రియ నేటికీ పూర్తి కాలేదు. దీనికి సంబంధించి జ్యుడీషియల్ ప్రివ్యూ పరిధిలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇది పూర్తయితే తప్ప టెండర్లు పిలిచే పరిస్థితి లేదని చెప్తున్నారు.


కొల్లేరు

**తేలని కాంటూరు లెక్కలు**

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 77 వేల ఎకరాల్లో కొల్లేరు సరస్సు విస్తరించి ఉంది. 120కిపైగా లంక గ్రామాల్లో ఎనిమిది లక్షలకుపైగా జనాభా నివాసం ఉంటున్నారు. ఒకప్పుడు ఇక్కడ పెద్ద ఎత్తున పంటల సాగు జరిగేది. 1969లో వచ్చిన తుపాన్ తర్వాత పరిస్థితి మారింది. ముంపు, కాలుష్యం పెరగడంతో వ్యవసాయం ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం కొల్లేరులో వ్యవసాయం వీలుకాదని నిర్ధారించింది. 1976లో జలగం వెంకట్రావు ప్రభుత్వం 118 జిఒ ద్వారా చేపల చెరువుల తవ్వకాలకు అనుమతి ఇచ్చింది. 1990 తర్వాత చేపలు, రొయ్యల సాగు జోరందుకుంది. పెద్ద స్థాయిలో ఆక్వా సాగు జరగడంతో అన్ సర్వేడు భూముల్లో కూడా చెరువుల తవ్వకాలు పెరిగి కొల్లేరు భారీగా ఆక్రమణకు గురైంది. 2006లో 'ఆపరేషన్ కొల్లేరు' పేరుతో కొల్లేరు ప్రాంతంలోని చేపల చెరువులన్నింటినీ అప్పటి ప్రభుత్వం ధ్వంసం చేసింది. కాంటూరు లెక్కలు తేల్చకుండా జిరాయితీ భూముల్లోని చెరువులను సైతం బాంబులు పెట్టి పేల్చేసింది. రైతులకు నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం అప్పట్లో చెప్పినా, 15 ఏళ్లు దాటినా చిల్లిగవ్వ ఇవ్వలేదు. కొల్లేరు రీసర్వే చేస్తే కాంటూరు లెక్కలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో పది వేల ఎకరాలకుపైగా భూములు తమకు దక్కే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

**కొల్లేరులోకి పరిశ్రమల కాలుష్యం**

రాష్ట్రంలోని ఏకైక మంచినీటి సరస్సు కొల్లేరు. అరుదైన జాతుల పక్షులు, విదేశీ పక్షులు, పలు రకాల చేపలకు ఇది ఆవాసంగా ఉంది. ఆక్వా సాగుతో మంచినీటి సరస్సు మురుగు నీటి సరస్సుగా మారింది. సమీప లంక గ్రామాల ప్రజలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారు. తాగు నీటి కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. పరిశ్రమల కాలుష్య నీటితో కొల్లేరు పూర్తిగా కలుషితమైంది. మత్స్యజాతులు అంతరించిపోతున్నాయి. సాగుకు చెరువుల్లేక, వేటలేక లంక గ్రామాల ప్రజలు వలస పక్షుల్లా మారిపోయారు. వృద్ధులు తప్ప యువకులంతా కేరళ, తమిళనాడు వంటి పలు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. సముద్రంలోని ఆటుపోట్లకు ఉప్పు నీరు ఎగదన్ని కొల్లేరులో కలవడంతో పర్యావరణం దెబ్బతింటోందని, రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలని నిపుణులు ఓ సర్వేలో పేర్కొన్నారు.

**కాగితాల్లోనే అభివృద్ధి**

ఇటీవల దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశం నిర్వహించారు. కొల్లేరులో జలజీవన్ మిషన్ కింద తాగునీటి ట్యాంకుల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఐస్ ఫ్యాక్టరీలు నిర్మించాలని, పర్యాటక అభివృద్ధిలో భాగంగా మాధవాపురం వద్ద రెండు షికారు బోట్లు, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్ని ప్రకటించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయదలచారు. ఇవన్నీ అమలైతే కొల్లేరు ప్రజలకు ఉపాధి దొరకడంతో పాటు ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. గత 15 ఏళ్లుగా ప్రకటిస్తున్న అభివృద్ధి ప్రణాళికలన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి. హామీలను అమలు చేయాలని, కొల్లేరు అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**మూడో కాంటూరుపై నెరవేరని మోడీ హామీ**

2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పొత్తుతో రాష్ట్రంలో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో అప్పటి ఎన్‌డిఎ ప్రధాని అభ్యర్థి నరేంద్ర మోడీ మాట్లాడుతూ కొల్లేరుకు పూర్వవైభవం తెస్తామని, మూడో కాంటూరుకు కుదించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ సభలో పాల్గొన్న టిడిపి అధినేత చంద్రబాబు కూడా ఈ మేరకు వాగ్దానం చేశారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించేందుకు టిడిపి ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపినా ఫలితం లేకపోయింది.

## సమాధానం చెప్పలేకే బిజెపి ఎదురుదాడి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్రపతి ఎన్నికల్లో సిపిఎం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే బిజెపి నాయకులు కమ్యూనిస్టులపై దాడికి దిగుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు బిజెపి వ్యవహారం ఉందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలపై బిజెపి పాలిత రాష్ట్రాల్లో దాడులు పెరిగాయని తెలిపారు. అటవీ సంరక్షణ చట్టం అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలే బిజెపికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## 27న సిఎం శ్రీకాకుళం పర్యటన

- 'అమ్మఒడి' మూడో విడత నిధులు విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారు. ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 10.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో 11 గంటలకు శ్రీకాకుళం ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి చేరుకుంటారు. 11.15కు ప్రజాప్రతినిధులతో సమావేశమై, 11.25కు నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించి, 12.45 గంటలకు అమ్మఒడి పథకం మూడో విడత నిధులను జమ చేయనున్నారు. అంతకుముందు శ్రీకాకుళం డేఅండ్‌నైట్ కూడలి నుంచి ఆమదాలవలస వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఒంటిగంటకు తిరిగి విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి గన్నవరం చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తుపై సిఎం కార్యక్రమాల కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ రఘురాం, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్‌పి జి.ఆర్ రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత శనివారం పరిశీలించారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

## మార్కెటు ధర ప్రకారం పరిహారం ఇవ్వాల్సిందే

- గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి–గోపాలపురం/దేవరపల్లి

తమ భూములకు మార్కెట్ ధర, ఆయిల్‌పామ్ చెట్లు, వ్యవసాయ బోర్లకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ బాధితులు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లా చింతలపూడి మండలం నుంచి దేవరపల్లి మండలం వరకూ 31 గ్రామాల్లో 1100 ఎకరాల్లో భూసేకరణ చేపట్టారని తెలిపారు. తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్ విలువకు ఎనిమిది రెట్లు పరిహారం ఇస్తే ఆంధ్రాలో 2.5 శాతం మాత్రమే పెంచి ఇవ్వడం అన్యాయమన్నారు. మార్కెటు ధర ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్ చెట్టుకు రూ.13,500 ఇవ్వాల్సి ఉండగా రూ.9,930 ఇవ్వడం దారుణమన్నారు. వ్యవసాయ బోర్లకు కూడా పరిహారం చెల్లించాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణలో సర్వం కోల్పోతున్న రైతుల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. నిర్వాసిత రైతులు, రైతు సంఘం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సురేష్‌కు మరోసారి అస్వస్థత

ప్రజాశక్తి–మార్కాపురం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం మార్కాపురంలోని తన కళాశాలలో మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన సిబ్బంది వెంటనే వైద్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చికిత్స అందించారు. బిపి తగ్గడం వల్లనే ఆయన కింద పడిపోయారని వైద్యులు తెలిపారు. ఇటీవలే మంత్రి గుండె సంబంధిత చికిత్స చేయించుకున్నారు.

## అభిజిత్ కార్మికుల పోరాట విజయం

**డిమాండ్లను నెరవేర్చేందుకు దిగివచ్చిన యాజమాన్యం**



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అచ్యుతాపురం (అనకాపల్లి జిల్లా)

సమస్యలపై అభిజిత్ కార్మికులు మూడు రోజులుగా చేస్తున్న పోరాటం విజయం సాధించింది. వేతనం పెంపు సహా పలు డిమాండ్లపై కంపెనీలోని కార్మికులంతా సిఐటియు ఆధ్వర్యాన ఈ నెల 23 నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అభిజిత్ కంపెనీ యాజమాన్య ప్రతినిధులు, సిఐటియు నాయకులు, కార్మిక ప్రతినిధులు, పోలీసుల మధ్య శనివారం జరిగిన చర్చలు సఫలమయ్యాయి. పలు డిమాండ్లపై యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. మహిళా కార్మికులకు రోజుకు రూ.350 వేతనం ఇవ్వడానికి యాజమాన్యం ముందు కొచ్చింది. కార్మికులందరికీ బోనస్ ఇచ్చేందుకు అంగీకరించింది. ఐదు శాతం వేతనాలు పెంచుతామని తెలిపింది. డస్ట్, హీట్ అలవెన్స్ ఇచ్చేందుకు, సీనియార్టీ ప్రాతిపదికన దశలవారీగా పర్మినెంట్ చేసేందుకు అంగీకరించింది. ట్రాన్స్‌పోర్టుకుగాను రూ.800 ఇస్తామంది. ఈ సందర్భంగా సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు రాము మాట్లాడుతూ కార్మికుల పోరాట ఫలితంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు సిపిఎం, సిఐటియు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసానిచ్చారు. చర్చల్లో సిఐటియు మండల కార్యదర్శి కె.సోమినాయుడు, అభిజిత్ పరిశ్రమ ప్రతినిధి ఎజిఎం నాయుడు, యలమంచిలి సిఐ ఎం.వెంకట రమణ పాల్గొన్నారు.

## టిటిడి అటవీ కార్మికులను ఆదుకోవాలి

- సిఎంకు సిఐటియు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లో పనిచేస్తున్న 362 మంది కార్మికులు వేతనాల పెంపు కోసం ఆందోళన చేస్తున్నారని, వారిని ఆదుకోవాలని సిఐటియు కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ శనివారం లేఖ రాశారు. టైమ్‌స్కేలు అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారని పేర్కొన్నారు. దీనిపై గతంలో హామీ ఇచ్చారని, టిటిడి బోర్డు కూడా టైమ్‌స్కేల్ ఇవ్వాలని ఆమోదించిందని తెలిపారు. పెరిగిన ధరలతో వారికి వస్తున్న కొద్దిపాటి వేతనాలతో బతుకు ఈడ్చటం కష్టంగా ఉందని, ఉద్యోగుల సమ్యలను సానుభూతితో పరిశీలించి టైమ్‌స్కేలు అమలుకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## రైల్వేలో కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఆపాలి

- వివిఎల్ నరసింహులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైల్వేలో కాంట్రాక్టు కార్మికుల తొలగింపును తక్షణమే ఆపాలని, తొలగింపు ఆదేశాలను రైల్వే అధికారులు ఉపసంహరించుకోవాలని కోరుతూ విజయవాడ రైల్వే స్టేషన్ ఎదుట రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన శనివారం లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు వివిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. కార్మికుల ఉపాధిని కాపాడాలని, కార్మికులందరితో పనిచేయించాలని, చట్టపరమైన సౌకర్యాలను, హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం కన్వీనరు ఎ కమల, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ విజయవాడ డివిజన్ అధ్యక్షులు వై ఆదిలక్ష్మి తదితరులు ప్రసంగించారు.



విజయవాడ రైల్వే స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైల్వే కాంట్రాక్టు కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న కమల

## విభజనతో నష్టపోయిన 84 మంది విద్యుత్ ఉద్యోగులు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రాష్ట్ర విభజన వల్ల 84 మంది విద్యుత్ ఉద్యోగులకు శాపంగా మారిందని విద్యుత్ ఉద్యోగి డివిజినల్ ఇంజినీరు పొత్తూరు వెంకటరమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేళ్లు గడిచినా ఇప్పటికీ ఇరు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల పంపిణీ పూర్తికాలేదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9వ షెడ్యూల్‌కు సంబంధించిన రాష్ట్ర విభజన చట్టం 82వ సెక్షన్ ప్రకారం ఇరు రాష్ట్రాలు, విద్యుత్ సంస్థల యాజమాన్యాలు ఏడాది కాలంలో పూర్తిచేయాలన్నారు. మొండిపట్టుతో ఉద్యోగులను రోడ్డున పడేసి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పెట్టి ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చి రెండేళ్లు దాటినా 84 మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లలో కరోనా వల్ల ఇద్దరు ఉద్యోగులకు వైద్యసాయం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థికసాయం చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. శాఖ నుంచి సస్పెండైన వ్యక్తికి కూడా 50 శాతం జీతం ఇస్తారని, రిలీవ్ చేసిన ఉద్యోగుల తప్పు లేకపోయినా జీతం ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-6, తేదీ. 20.06.2022

పని పేరు: వాల్తేరు డివిజన్ నందు సింహాచలం బైపాస్ లైనుతోసహా గోపాలపట్నం-విజయనగరం సెక్షన్ మధ్యన ఆటో సిగ్నలింగ్ ఏర్పాటునకు ఎలక్ట్రిఫికేషన్.

టెండరు విలువ: ₹ 55,51,736.16, బయానా: ₹ 1,11,000/-, పూర్తి చేయు కాలం: 90 రోజులు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 20.07.2022న 1330 గంటలకు

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 20.07.2022న 1600 గంటలకు

పూర్తి వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in. ఏదైన జారీ చేయబడిన సవరణ కొరకు వెబ్‌సైట్ చూడవలసినదిగా టెండరుదారులను కోరుచున్నము.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్), వాల్తేరు

PR-220/N/22-23


పోటీలను ప్రారంభిస్తున్న గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

## శాప్ టెన్నిస్ లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి–గుంటూరు

అంతర్ జిల్లాల టెన్నిస్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో రెండ్రోజులపాటు జరిగే ఈ పోటీలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, అనంతపురం మినహా అన్ని జిల్లాల నుంచి సుమారు 200కుపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, ఓడిపోతే కుంగిపోవద్దని, నిర్ణయించుకున్న లక్ష్యం చేరే వరకూ క్రీడాకారులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. శాప్ కన్వీనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా రాష్ట్ర సాయి టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

తొలిరోజు అండర్ 12 బాలికల విభాగంలో విశాఖపట్నం–గుంటూరు జిల్లాల మధ్య జరిగిన పోటీల్లో విశాఖ, బాలుర విభాగంలో విశాఖపట్నం - కృష్ణా జిల్లాల మధ్య పోటీలో విశాఖ గెలుపొందింది. అండర్ 14 బాలికల విభాగంలో విశాఖ–మచిలీపట్నం మధ్య పోటీలో విశాఖ విజయం సాధించింది. అండర్ 16 బాలుర విభాగంలో విశాఖ–గుంటూరు మధ్య పోటీలో విశాఖ, బాలికల విభాగంలో విశాఖ- కాకినాడ మధ్య పోటీలో విశాఖ గెలుపొందాయి. అండర్–18 బాలికల విభాగంలో కృష్ణ–గుంటూరు మధ్య పోటీ జరగ్గా కృష్ణా జిల్లా గెలుపొందింది. పురుషుల విభాగంలో విశాఖ–గుంటూరు జిల్లాల మధ్య పోటీలో విశాఖ, మహిళల విభాగంలో పల్నాడు–గుంటూరు మధ్య పోటీలో పల్నాడు జిల్లా గెలుపొందాయి.

## సమస్యల సుడిగుండంలో వరి రైతు : సోము వీర్రాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సేంద్రియ వ్యవసాయ పథకం అమలు చేసిన ఉభయ గోదావరి జిల్లాల్లోనే క్రాప్ హాలిడేకు వరి రైతులు సిద్ధపడుతున్నారంటే వరి రైతులు ఎంత దైన్యస్థితిలో ఉన్నారో అర్థమవుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయశాఖ మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టాలన్నారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగింపు

- వృద్ధి రేటు అంచనాలకు ఐఎంఎఫ్ కోత
- ద్రవ్యోల్బణ కట్టడే కీలకం

**వాషింగ్టన్ :** అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రతికూలతలో ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటుందని సంకేతాలు ఇచ్చింది. 2022, 2023లోనూ అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించనుందని విశ్లేషించింది. అధిక ద్రవ్యోల్బణ కట్టడికి ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు నిర్ణయమే ఆర్థిక వ్యవస్థలో బలహీనతలకు నిదర్శనమని పేర్కొంది. 2022లో అమెరికా వృద్ధి రేటు 2.9 శాతానికి పడిపోనుందని తెలిపింది. ఇంతక్రితం ఏప్రిల్‌లో ఈ అంచనా ఏకంగా 3.7 శాతం పెరుగొచ్చని విశ్లేషించింది. 2023లో ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణించి జిడిపి 1.7 శాతానికే పరిమితం కావొచ్చని అంచనా వేసింది. ఇంతక్రితం ఈ అంచనా 2.3 శాతం వృద్ధిగా ఉంది. 2024లో వృద్ధి ఏకంగా 0.8 శాతానికి క్షీణించొచ్చని పేర్కొంది. 2022లో అమెరికా ఏకంగా 5.2 శాతం వృద్ధిని సాధించనుందని గతేడాది అక్టోబర్‌లో ఐఎంఎఫ్ అంచనా వేసింది. తాజా అంచనాలు ఆ ఆదేశ ఆర్థిక వ్యవస్థ పతనాన్ని స్పష్టం చేస్తున్నాయి.

అమెరికాలో కరోనా వేరియంట్లు పెరగడం, సప్లయి చెయిన్‌లో అంతరాలు రికవరీని మందగించేలా చేశాయి. మరోవైపు రష్యా- ఉక్రెయిన్ పరిణామాలకు తోడు అమెరికాలో ద్రవ్యోల్బణం 40 ఏళ్ల గరిష్ట స్థాయికి ఎగిసింది. "అమెరికాలో ఆర్థిక సంక్షోభం క్రమంగా పెరుగుతోంది. భవిష్యత్తు వృద్ధి తీవ్ర అనిశ్చితిలో ఉంది" అని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలిన జార్జియా పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ "రష్యా, ఉక్రెయిన్ అంశాలు, చైనాలో లాక్‌డౌన్ నిబంధనలు ఆర్థిక పరిస్థితుల్లో మరింత క్లిష్టతను పెంచనున్నాయి" అని తెలిపారు. " దేశం ఆర్థిక సంక్షోభంలోకి జారుకోవడంతో నిరుద్యోగం మరింత పెరగనుంది. 2001 నాటి అమెరికా ఆర్థిక సంక్షోభం గుర్తుకు వస్తుంది." అని ఐఎంఎఫ్ డిప్యూటీ వెస్టర్న్ హెమిస్పెర్ డైరెక్టర్ నిగెల్ చాక్ పేర్కొన్నారు.

ధరల స్థిరీకరణ చాలా ముఖ్యమైందని.. దీంతో అమెరికా ఆదాయాలు, సమగ్ర వృద్ధికి దోహదం చేయనుందని జార్జివా పేర్కొన్నారు. కానీ దీన్ని చేరడం కొంత కష్టమేనని పేర్కొన్నారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్, ఫెడ్ ఛైర్మన్ జెరెమ్ పావెల్‌లు అంకితభావంతో ద్రవ్యోల్బణాన్ని తిరిగి కట్టడి చేయగలరని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ద్రవ్యోల్బణాన్ని 2 శాతానికి కట్టడి చేయాలనే అమెరికా సెంట్రల్ బ్యాంక్ లక్ష్యానికంటే.. ప్రస్తుతం మూడు రెట్లు ఎక్కువగా ఉంది. అధిక ధరల కట్టడికి అమెరికా ఫెడ్ తీసుకున్న వడ్డీ రేట్ల పెంపు విధాన నిర్ణయం సరైందని జార్జివా తెలిపారు. వడ్డీ రేట్ల పెంపునతో ఆర్థిక పరిస్థితులను కఠినతరం చేయడానికి వీలుందన్నారు. దీంతో ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తీసుకురావడానికి అవకాశం ఉందన్నారు.

## పార్టిసిపేటరీ నోట్ల పెట్టుబడులు వెనక్కి

**న్యూఢిల్లీ :** భారత స్టాక్ మార్కెట్లలోకి ఎలాంటి చిరునామా లేకుండా పెట్టుబడులుగా వచ్చే పార్టిసిపేటరీ (పీ)నోట్లపై విదేశీ సంస్థలు ఇటీవల అనాసక్తి చూపిస్తున్నాయి. గడిచిన మే నెలలో పీనోట్లు రూ.86,706 కోట్లకు పరిమితమయ్యాయని సెబీ గణంకాలు తెలిపాయి. ఇంతక్రితం ఏప్రిల్‌లో ఇవి రూ.90,580 కోట్లుగా నమోదయ్యాయి. ఈక్విటీ, రుణ సెక్యూరిటీలు, హైబ్రిడ్ సెక్యూరిటీల నుంచి గత నెలలో దాదాపు రూ. 4,000 కోట్ల పీనోట్ పెట్టుబడులు తరలిపోయాయి. 2022 మార్చిలో పీనోటు పెట్టుబడులు రూ.87,979 కోట్లుగా, ఫిబ్రవరిలో రూ.89,143 కోట్లు, జనవరిలో 87,989 కోట్లుగా నమోదయ్యాయి. ఇటీవల భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయి.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**పంచాయతీరాజ్ శాఖ**
**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన**

నిట్ నెం.7 టు 10/2022-23, తేది: 20.06.2022

కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, టెక్కలి పరిధిలో 4 పనుల నిమిత్తం రూ. 86.60 లక్షల అంచనా వ్యయంతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 27.06.2022 తదుపరి ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.www.apeprocurement.gov.in నందు లభ్యమగును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, టెక్కలి

DIPR No: 5047/CL/ADVT/1/1/2021-22

**SWARNA SECURITIES LIMITED**

CIN: L52520AP1990PLC011031 Regd. Off: 27-1-102, II Floor, Swarnalok Complex, Governorpet, Eluru Road, Vijayawada – 520 002, AP. Phone: +91-0866-2575928, E-Mail: swarnasecurities@rediffmail.com Website: https://www.swarnasecurities.com

**32వ వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎమ్) మరియు పుస్తకం మూసివేత సమాచారం నోటీసు**

కంపెనీ సభ్యుల ముప్పై రెండవ (32వ) వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎమ్) గురువారం, 21 జూలై, 2022న .11 గం.లకు, డో.నెం. 54-15-3, శ్రీనగర్ కాలనీ, రింగ్‌రోడ్డు, విజయవాడ-8లో నిర్వహించబడుతుందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది.

ఎజిఎమ్ నోటీసు మరియు దానికి సంబంధించిన వివరణాత్మక ప్రకటన, ఎఫ్.వై 2021-22 వార్షిక నివేదికతో పాటు సభ్యులకు ఇ-మెయిల్ చేయబడుతున్నాయి మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచబడ్డాయి https://www.swarnasecurities.com/, సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ వెబ్‌సైట్ https://www.evotingindia.com/noticeresults.jsp మరియు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ https://www.bseindia.com

కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే నిబంధనల ప్రకారం, దాని క్రింద చేసిన నియమాలు మరియు సెబి (లిస్టింగ్ బాధ్యతలు మరియు బహిర్గతం అవసరాలు) నిబంధనలు, 2015 ప్రకారం, కంపెనీ ఎజిఎమ్‌కి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అలాగే ఎజిఎమ్ సమయంలో ఇ-ఓటింగ్ సదుపాయాన్ని అందిస్తోంది. క్రింద ఇవ్వబడిన క్యాలెండర్ ప్రకారం సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) అందించిన రిమోట్ ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించి సభ్యులు తమ ఓట్లను వేయవచ్చు.

| | | |
|---|---|---|
| 1. | సభ్యులు ఓటు వేయడానికి కటాఫ్ తేదీ (కటాఫ్ డేట్‌గా రికార్డ్‌లో ఉన్న సభ్యులు ఎజిఎమ్ సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ ద్వారా తమ ఓట్లను వేయడానికి అర్హులు) | 14 జులై, 2022 |
| 2. | రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభమవుతుంది | 18 జులై, 2022 ఉ.9.00 గం.లు (ఐఎస్‌టి) |
| 3. | రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు | 20 జులై, 2022 సా. 5.00గం.లు (ఐఎస్‌టి) |
| 4. | ఎజిఎమ్ తేదీ మరియు ఆ సమయంలో ఇ-ఓటింగ్ కోసం ప్రారంభ సమయం | 21 జులై, 2022 ఉ.11.00గం.లు (ఐఎస్‌టి) |
| 5. | ఎజిఎమ్ యొక్క రోజు, తేదీ మరియు టైం | గురువారం, 21 జులై, 2022, ఉ.11.00 (ఐఎస్‌టి) |
| 6. | ఇ- ఓటింగ్ ప్లాట్‌ఫారం మరియు ఇ-ఎజిఎమ్ కోసం సర్వీస్ ప్రొవైడర్ | సెంట్రల్ డిపాజిటర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (సిడిఎస్ఎల్) |
| 7. | ఇ- ఓటింగ్ కోసం సర్వీస్ ప్రొవైడర్ (సిడిఎస్ఎల్) వెబ్‌సైట్ | www.evotingindia.com |
| 8. | బుక్ మూసివేత తేదీలు | 15-07-2022 నుండి 21-07-2022 (రెండు రోజులు కలుపుకొని) |
| 9. | ఇ-ఓటింగ్ సదుపాయానికి సంబంధించి ఫిర్యాదులను పరిష్కరించడానికి బాధ్యత వహించే వ్యక్తి పేరు, హోదా, ఇ-మెయిల్ ఐడి మరియు ఫోన్ నంబర్ | శ్రీ. ఎమ్. అనిల్ కుమార్, కంపెనీ సెక్రెటరీ మరియు కంప్లెన్స్ ఆఫీసర్, స్వర్ణ సెక్యూరిటీస్ లిమిటెడ్. టెలిఫోన్: +91-0866-2575928, ఇ మెయిల్: swarnasecurities@rediffmail.com సెంట్రల్ డిపాజిటర్ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్. టెలిఫోన్: 1800225533 ఇ మెయిల్: helpdesk.evoting@cdslindia.com |

కంపెనీ/ఆర్‌టిఎ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో వారి ఇమెయిల్ చిరునామాలు, బ్యాంక్ వివరాలు మరియు మొబైల్ నెంబర్లు మొదలైన వాటిని నమోదు చేసుకోని/నవీకరించని సభ్యులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో లేదా భౌతిక విషయంలో "ఆర్తి కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కంపెనీ యొక్క ఆర్‌టిఎ) లింక్‌ని ఉపయోగించి https://www.aarthiconsultants.com/investors/register.php లో నమోదు చేసుకోవలసి ఉంటుంది ఎజిఎమ్‌కి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా లేదా ఎజిఎమ్ సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓట్లు(లు) వేయడానికి సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ పై వివరణాత్మక ప్రక్రియ కోసం ఎజిఎమ్ నోటీసును సూచించవచ్చు.

నోట్:

1. ఎజిఎమ్ లో రిమోట్ ఇ- ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓటును వినియోగించుకునే సౌకర్యాన్ని కంపెనీ తన సభ్యులకు అందిస్తోంది. అన్ని వ్యాపారాలు ఎజిఎమ్‌కి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఎజిఎమ్ సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలి.
2. సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న లబ్ధిదారుల యజమానుల రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన సభ్యులు మాత్రమే రిమోట్ ఇ- ఓటింగ్ లేదా ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు.
3. ఒక సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తన/ఆమె/వారి ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత కూడా ఎజిఎమ్‌లో పాల్గొనవచ్చు కానీ ఎజిఎమ్ లో మళ్లీ ఓటు వేయడానికి అనుమతించబడరు.

by order of the Board of Directors,
For Swarna Securities Limited,
Sd/-
M. Murali Krishna
Chairman & Managing Director
DIN: 01889812

Place:Vijayawada
Date : 24-06-2022